teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 336 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 26 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కొనసాగుతున్న పార్ట్ టైం అధ్యాపకుల నిరసన




ఐదవ రోజు కేయూ పరిపాలన భవనం ముందు నిరసన వ్యక్తం

పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్

02



02

## ఓదెల-2 చిత్రానికి భారీ షాక్

సైబరాబాద్ కమిషనర్‌కు బీసీ కమిషన్ ఫిర్యాదు

కులం పేరుతో ఉన్న దృశ్యాలను తొలగింపుకు డిమాండ్



02

## ఇంటెలిజెన్స్ సూచన మేరకు పోలీసులు హై అలర్ట్

ముస్లింలు అంతా నల్ల రిబ్బన్లు ధరించి ప్రార్థనలు చేయాలి

ఉగ్రదాడిని నిరసిస్తూ ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పిలుపు



## ఇండియా, పాకిస్తాన్ మధ్య ముదురుతున్న

# యుద్ధ వాతావరణం

### పరస్పర ఆంక్షలే ఇందుకు ఆజ్యం

అన్ని రాష్ట్రాల సీఎంలకు కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్

పాకిస్తాన్ వాసులను వెనక్కి పంపించే అంశంలో సపోర్ట్ చేయాలి

02

ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం ముదురుతున్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాలు విధించుకుంటున్న పరస్పర ఆంక్షలు ఇందుకు ఆజ్యం పోస్తున్నాయి. తాజాగా దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ మాట్లాడారు.

# ఎన్డీఎస్ఏ రిపోర్టు కాదని అది ఎన్డీయే రిపోర్టు

బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు కలిపి రాసిన నివేదిక

ఎన్డీఎస్ఏ తుది నివేదికపై కేటీఆర్ సంచలన ఆరోపణలు

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై స్పందించిన కేటీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో అనేక లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఇచ్చిన తుది నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. అది ఎన్డీఎస్ఏ రిపోర్టు కాదని అది ఎన్డీయే రిపోర్టు అని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ

మిగతా 2 లో



## మోడల్ స్కూళ్లలో అడ్మిషన్ టెస్ట్ షెడ్యూల్ రిలీజ్

ఏప్రిల్ 27న తెలంగాణ మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్

హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మోడల్ స్కూళ్లలో అకాడమిక్ ఇయర్ 2025-26 అడ్మిషన్ టెస్ట్ షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. ఏప్రిల్ 27 న తెలంగాణ మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్ జరగనుంది. మోడల్ స్కూల్లో 6 వ తరగతి ప్రవేశాల కోసం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 వ తరగతి నుంచి 10 తరగతి వాళ్లకు మధ్యాహ్నం 2 గంటల

మిగతా 2 లో

## పదవ తరగతి ఫలితాల విడుదలకు కసరత్తు

విడుదలకు డేట్ ఫిక్స్ ఐనట్లు వినికిడి



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాలో పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు డేట్ ఫిక్స్ ఐనట్లు సమాచారం. మార్చి 21 నుండి ఏప్రిల్ 30 వరకు పరీక్షలు జరగగా.. సర్వత్రా ఫలితలా కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.. అటు విద్యార్థులు.. ఇటు పేరెంట్స్ మరియు ఉపాధ్యాయులు. పరీక్షలు పూర్తయ్యి నెలరోజులు కావస్తుండటంతో విద్యార్థులు అంతా

మిగతా 2 లో



## లాసెట్ 2025కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కీలక అప్డేట్

అందుబాటులోకి వచ్చిన మాక్ టెస్టులు

హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ లాసెట్ 2025కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కీలక అప్డేట్ వచ్చేసింది. ఉచితంగా మాక్ టెస్టులు రాసుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు టీజీ లాసెట్ వెబ్ సైట్ లోకి వెళ్లి ఈ పరీక్షలను రాసుకోవచ్చు. ఈ పరీక్షలను రాయటం ద్వారా లాసెట్ పరీక్షా




## ఇంటర్‌లో తెలుగుకు బదులు సంస్కృతంపై కీలక నిర్ణయం

ప్రభుత్వం వెనక్కి తగ్గినట్టు కనిపిస్తున్న పరిస్థితులు

సంస్కృతం ప్రవేశపెట్టే ఉద్దేశం లేదంటూ ఇంటర్ క్లారిటీ

.. వివరాలు 2లో

## కర్రెగుట్టలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్

మావోలను ఏరివేసేందుకు తీవ్రంగా భద్రతా దళాలు కృషి

హిడ్మాతో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా గుర్తింపు

మూడు రోజులుగా కొనసాగుతున్న ఆపరేషన్



02

## తెలంగాణలోని పాకిస్తానీలు వెంటనే వెళ్లిపోవాలి

తెలంగాణ డీజీపీ జితేందర్ అల్టిమేటం జారీ

లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు



హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలని -తెలంగాణ డీజీపీ జితేందర్ అల్టిమేటం జారీ చేశారు. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవని, మెడికల్ వీసాల మీద ఉన్నవారికీ ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉందని ఆయన

మిగతా 2 లో




## భారత్ సమ్మిట్ కార్యక్రమం చారిత్రాత్మకమైనది

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

02

హైదరాబాద్ వేదికగా భారత్ సమ్మిట్ 2025 కార్యక్రమం



## ఉగ్ర దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

ఈ ర్యాలీలో సీఎం రేవంత్, మంత్రులు, ఎంపీ అసదుద్దీ, ప్రముఖులు

హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఐఎంఐ ఎంపీ అసదుద్దీ, ఇతర ప్రముఖులు

మిగతా 2 లో

# ఇండియా, పాకిస్తాన్ మధ్య ముదురుతున్న యుద్ధ వాతావరణం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం ముదురుతున్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాలు విధించుకుంటున్న పరస్పర ఆంక్షలు ఇందుకు ఆజ్యం పోస్తున్నాయి. తాజాగా దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాకిస్తానీయుల వివరాలు సేకరించాలని ఆదేశించారు. పాకిస్తాన్ వాసులను వెనక్కి పంపించే అంశంలో కేంద్రానికి సపోర్ట్ చేయాలని కోరారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో దాదాపు 200 మందికి పైగా పాకిస్థానీయులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో హైఅలర్ట్ ప్రకటించి వారిని వెనక్కి పంపేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. మరోవైపు ఉగ్రదాడిలో పాకిస్తాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరిస్తోంది. ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల శాఖ అందజేసింది. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్తానీయులు 48 గంటలలోపు దేశం విడిచివెళ్లాలంటూ కఠిన ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. దీంతో సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకున్నది.



## పదవ తరగతి ఫలితాల విడుదలకు కసరత్తు



మొదటి పేజీ తరువాయి

ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికారుల సమాచారం ప్రకారం.. ఏప్రిల్ 28వ తేదీ లేదా 30తేదీల్లో ఫలితాలను రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే ఫలితాలను రిలీజ్ చేయనున్నారు. మెమోలపై మార్కులతో పాటు డివిజన్స్ పెట్టాలా లేదా అనేదానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పదో తరగతి ఫలితాలను bse.telangana.gov.in లేదా results.bse.telangana.gov.in లో మార్కుల వివరాలు తెలుసుకోవచ్చు. SMS ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు. దీని కోసం TS10ROLL NUMBER అని టైప్ చేసి 56263కు మెసేజ్ సెండ్ చేస్తే చాలు.. మీ ఫలితాలు SMS రూపంలో వస్తాయి.

## లాసెట్ 2025కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కీలక అప్డేట్


మొదటి పేజీ తరువాయి

విధానంపై అభ్యర్థులకు ఓ అవగాహనకు రావొచ్చు. టీజీ లాసెట్ - 2025 పరీక్ష ద్వారా మూడేళ్ల లా, ఐదేళ్ల లా కోర్సులతో పాటు ఎల్ఎల్ఎం కోర్సుల్లోనూ అడ్మిషన్లు కల్పిస్తారు. ప్రస్తుతం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. లేట్ ఫీజు లేకుండా ఏప్రిల్ 30వ తేదీ వరకు అప్లికేషన్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ఫైన్ చెల్లించి అప్లయ్ చేసుకోవాలి.

**మాక్ టెస్టులు ఇలా రాసుకోండి:**

లాసెట్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు lawcet.tgche.ac.in వెబ్ సైట్లోకి వెళ్లాలి. హోం పేజీలో కనిపించే Mock Test ఆప్షన్ పై నొక్కి క్లిక్ చేయాలి. ఇక్కడ మూడేళ్ల లాసెట్ , ఐదేళ్ల లాసెట్, PGLCET ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో మీరు దరఖాస్తు చేసుకున్న ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఇక్కడ కొత్త పేజీ ఓపెన్ అవుతుంది. సైన్ ఇన్ కావాలి. ఆ తర్వాత క్వశ్చన్ పేపర్ ఓపెన్ అవుతుంది. ఇక్కడ చూపించే క్వశ్చన్లకు ఆన్సర్స్ చూస్తూ ఈ టెస్టులను రాసుకోవచ్చు. ఎన్నిసార్లు అయినా ఈ మాక్ పరీక్షలను రాసే వీలు ఉంటుంది. జూన్ 6న ఎంట్రెన్స్ ఎగ్జామ్, టీజీ లాసెట్ - 2025కు దరఖాస్తు చేసుకునే జనరల్ అభ్యర్థులు రూ. 900, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ. 600 చెల్లించాలి. పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే జనరల్ అభ్యర్థులు రూ. 1100, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ. 900 చెల్లించాలి. ఆన్ లైన్ లో ఈ ప్రాసెస్ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇక ఆన్ లైన్ దరఖాస్తుల ఎడిట్ ఆప్షన్ మే 20వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తుంది. మే 25 వరకు అవకాశం ఉంటుంది. ఇక మే 30వ తేదీన హాల్ టికెట్లు విడుదలవుతాయి. జూన్ 6వ తేదీన లాసెట్ ఎగ్జామ్ ఉంటుంది. ఉదయం సమయంలో మూడేళ్ల కోర్సుల ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం ఐదేళ్ల కోర్సు, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఎగ్జామ్ ఉంటుంది.

## కొనసాగుతున్న పార్ట్ టైం అధ్యాపకుల నిరసన




హన్మకొండ కేయూ, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న 900 మంది పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఐదవ రోజు కేయూ పరిపాలన భవనం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నాయకులు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘ భాద్యులు.డాక్టర్. వై. రాంబాబు. డాక్టర్.కే. నాగేశ్వరావు, డాక్టర్. నరేందర్ నాయక్. మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులను అబ్జార్బ్షన్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా యూనివర్సిటీ లలో చేపట్టబోయే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలలో పార్ట్ టైం అధ్యాపకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. నరేంద్ర నాయక్, డాక్టర్. దేవోజి నాయక్ డాక్టర్ మోహన్ డాక్టర్ ప్రగతి డాక్టర్ వినోద డాక్టర్ భాగ్యమ్మ డాక్టర్ మయూరి డాక్టర్ సరిత డాక్టర్ జోత్న్న డాక్టర్ శేషు డాక్టర్ శ్యామ్ సుందర చారి డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ ప్రసన్న డాక్టర్ రమేష్ డాక్టర్ సదానందం డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ సంజీవ్ డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ మాధవి.డాక్టర్ ఏ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్ర దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

మొదటి పేజీ తరువాయి



పాల్గొన్నారు. పహల్గాం ఉగ్ర దాడికి నిరసనగా పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ప్రదర్శన చేపట్టారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినదించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా నిర్మూలించాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి పర్యాటకులపై దాడి చేసి చంపేయడం తీవ్రమైన ఘటన అని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్టీలకు అతీతంగా పని చేస్తూ తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం డిమాండ్ చేశారు. అందరం ఒక్కటై ఉగ్రవాదంపై పోరాడాలని సీఎం పిలుపునిచ్చారు. కాగా, కాంగ్రెస్ క్యాండిల్ ర్యాలీల విదేశీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి. గ్రామ గ్రామాన నిరసన ర్యాలీలు చేపట్టారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తూనే ఉగ్రవాదుల దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. పర్యాటకులను చంపేసిన ఉగ్రమూకల అంతు చూడాలని ప్రజలందరూ ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## ఇంటెలిజెన్స్ సూచన మేరకు పోలీసులు హై అలర్ట్



హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగం సూచన మేరకు హైదరాబాద్ లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ ముస్లింలు అంతా నల్ల రిబ్బన్లు ధరించి ప్రార్థనలు చేయాలని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శాస్త్రిపురంలోని ఓ మసీదు వద్దకు వెళ్లి అందరికీ నల్ల రిబ్బన్లను పంపిణీ చేశారు. అక్కడి నుంచి మక్కా మసీదుకు వద్దకు చేరుకుని నల్ల రిబ్బన్లు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం పాకిస్థాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. అయితే, ముస్లింల ప్రత్యేక ప్రార్థనల నేపథ్యంలో చార్మినార్, మక్కా మసీద్ పరిసర ప్రాంతాల్లో పోలీసుల భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాలను తాను కూడా సమర్థిస్తున్నట్లుగా పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనను పునరావృతం కాకుండా చూడాలని కేంద్రాన్ని కోరారు.

## ఇంటర్ లో తెలుగుకు బదులు సంస్కృతం పై కీలక నిర్ణయం




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రభుత్వ కాలేజీల్లో సెకండ్ లాంగ్వేజ్ గా తెలుగుకు బదులు సంస్కృతాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదనను తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వ ప్రతిపాదనపై తీవ్ర వివాదం చెలరేగడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గినట్టు కనిపిస్తోంది. ఇంటర్ కాలేజీల్లో తెలుగుకు బదులు సంస్కృతం ప్రవేశపెట్టే ఉద్దేశం ప్రస్తుతం లేదంటూ ఇంటర్ క్లారిటీ ఇచ్చింది. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వ ఆదేశాలతో ఇంటర్మీడియట్ స్థాయిలో సంస్కృతాన్ని ఐచ్ఛిక భాషగా అందుబాటులోకి తీసుకురావాలని TSBIE సర్క్యులర్ జారీ చేసింది. విద్యార్థుల ఆసక్తి ఆధారంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సంస్కృతాన్ని ప్రోత్సహించాలని ఈ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ప్రతిపాదన తెలుగు భాష స్థానాన్ని మరింత దిగజారుస్తుందని లెక్చరర్ల సంఘాలు, తెలుగు భాషా నిపుణులు, విద్యార్థి సంఘాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. దీంతో ఇంటర్ బోర్డు ఓ ప్రకటనను జారీ చేసింది. తెలుగును తొలగించి సంస్కృతాన్ని తప్పనిసరి చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం అబద్ధం అని, తెలుగు భాషకే ఎల్లప్పుడూ తమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపింది. సంస్కృతాన్ని కేవలం ఐచ్ఛిక భాషగా మాత్రమే ప్రవేశపెట్టాలని చూస్తున్నామని పేర్కొంది. అయినప్పటికీ, తెలంగాణలో 10వ తరగతి వరకు తెలుగు తప్పనిసరి చేసిన నేపథ్యంలో, ఇంటర్మీడియట్‌లో సంస్కృతాన్ని ప్రోత్సహించడం తెలుగు భాషకు హాని కలిగిస్తుందని తెలుగు భాషా నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే మార్కుల కోసం 50% మంది విద్యార్థులు తెలుగు బదులు ఇతర భాషలను ఎంచుకుంటున్నారని, 90% ప్రైవేట్ కళాశాలల్లో అసలు తెలుగు అందుబాటులో లేదని లెక్చరర్ల సంఘాలు పేర్కొన్నాయి. సంస్కృతం సులభంగా మార్కులు సంపాదించే భాషగా భావించడం వల్ల విద్యార్థులు దీన్ని ఎక్కువగా ఎంచుకుంటున్నారని, దీనివల్ల తెలుగు భాష ఎంపిక తగ్గుతోందని ఆరోపిస్తున్నారు. సంస్కృతం పరీక్షలను దేవనాగరి లిపిలో తప్పనిసరిగా రాయాలనే నిబంధన విధిస్తే ఈ ధోరణి తగ్గవచ్చని కొందరు సూచిస్తున్నారు. TSBIE అధికారుల ప్రకారం, సంస్కృతాన్ని ప్రవేశపెట్టడానికి కళాశాల ప్రిన్సిపాళ్ల నుండి ఇంకా డిమాండ్ రాలేదని, ఒకవేళ డిమాండ్ వస్తే, వచ్చే విద్యా సంవత్సరం నుండి సంస్కృతాన్ని అమలు చేసేందుకు గెస్ట్ లెక్చరర్లను నియమకానికి లేదంటే కొత్త లెక్చరర్ల కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నామని బోర్డు పేర్కొంది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని లెక్చరర్ల సంఘాలు ఆన్‌లైన్ రిప్రెజెంటేషన్ పంపాయి. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కూడా ఈ నిర్ణయంపై విచారం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను మాతృభాష నుండి దూరం చేయడం సరికాదని అభిప్రాయపడ్డ విషయం తెలిసిందే.

## ఎన్డీఎస్ఏ రిపోర్టు కాదని అది ఎన్డీయే రిపోర్టు

మొదటి పేజీ తరువాయి

నేతలు కలిపి రాసిన నివేదిక అన్నారు. తాజాగా ఓ టీవీ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన కేటీఆర్ మేడిగడ్డను చూడకుండానే, అక్కడ ఎలాంటి పరీక్షలు నిర్వహిచకుండానే ఎన్డీఎస్ఏ రిపోర్టు వచ్చిందన్నారు. గుజరాత్ లోని మార్బి లో సస్పెన్స్ వంతెన కూలిపోయి 141 మంది మరణిస్తే అక్కడ ఎన్డీఎస్ఏ అక్కడికి వెళ్లలేదు. బీహార్ లో రోజు బ్రిడ్జ్ లు కూలుతున్నాయి. అక్కడ చర్యలు తీసుకున్నారా? సుంకిశాల రిటర్నింగ్ వాల్ కూలిపోయింది. ఎస్ఎల్ బీసీ టన్నెల్ కూలిపోయి 60 రోజులు అయినా ఇప్పటి వరకు వీటి వద్దకు రాని ఎన్డీఎస్ఏ ఒక రాజకీయ ఎజెండాతో కాళేశ్వరంలో పర్రెపడితే దాన్ని అంతర్జాతీయ సమస్యగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కేవలం బీఆర్ఎస్ ను బద్నాం చేయడానికే ఈ రకమైన రిపోర్టు ఇచ్చారని ధ్వజమెత్తారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు ఏరకంగా పని చేస్తున్నాయో ఏందరికీ తెలుసన్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు డిసెంబర్ లో వస్తే ఇప్పుడు సరిగ్గా బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రెండు రోజుల ముందరా బయటకు తీస్తున్నారని ఆరోపించారు.

## తెలంగాణలోని పాకిస్తానీలు వెంటనే వెళ్లిపోవాలి

మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదని ఆయన వివరించారు. పాకిస్థానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చని, ఏప్రిల్ 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాలని, ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ హెచ్చరించారు. రాష్ట్రాల్లోని పాకిస్థానీయులను గుర్తించి వెంటనే వారిని పాకిస్తాన్‌కు పంపాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పాకిస్తానీయులకు జారీ చేసిన అన్ని వీసాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. వారం రోజుల్లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయులపై పోలీసులు ఫోకస్ పెట్టారు. సిటీలో ఉన్న పాక్ పౌరుల వివరాలను సేకరించారు. హైదరాబాద్‌లో మొత్తం 208 మంది మంది పాకిస్తానీయులు ఉన్నట్లు సమాచారం. వీరందరిని రెండు రోజుల్లో వెళ్లిపోవాలని పోలీసులు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## భారత్ సమ్మిట్ కార్యక్రమం చారిత్రాత్మకమైనది




హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): భారత్ సమ్మిట్ కార్యక్రమం చారిత్రాత్మకమైనదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ వేదికగా భారత్ సమ్మిట్ 2025 కార్యక్రమం కొనసాగుతోంది. విదేవీ ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు ఘనంగా చేసింది. ఈ కార్యక్రమానికి దాదాపు 100 దేశాలకు చెందిన 450 మంది కార్పొరేట్ దిగ్గజాలు, విదేశీ ప్రభుత్వాల ప్రతినిధులు హాజరయ్యారు. ఉగ్రదాడికి సంతాపం నేపథ్యంలో శుక్రవారం జరగాల్సిన కార్యక్రమాలు రేపటికి వాయిదా పడ్డాయి. దీనిపై భట్టి విక్రమార్క మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలైన అహింస, సత్యం, సోషల్ జస్టిస్ ప్రధాన అజెండాలుగా భారత్ సమ్మిట్ ఏర్పాటు చేశామని వివరించారు. అలాగే ఈ కార్యక్రమానికి వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ రంగాల్లో నిష్ణాతులైన నిపుణులు హజరయ్యారని, వారికి తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధి, సంక్షేమ పథకాలను సవీవరంగా వివరించడం జరిగిందని అన్నారు. ప్రతినిధులంతా తెలంగాణ సంక్షేమ అభివృద్ధిని సమ్మిట్ లో గొప్పగా అభినందించారని తెలిపారు. ప్రోగ్రెస్సివ్ ఆలోచనలో ప్రపంచానికి తెలంగాణను ఒక మోడల్ గా చూపేందుకు భారత్ సమ్మిట్ ఉపయోగపడుతుందని భట్టి వ్యాఖ్యానించారు.

## కర్రెగుట్టలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్

ములుగు, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. మావోలను ఏరివేసేందుకు భద్రతా దళాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. మావోయిస్టు సుప్రీం కమాండర్ హిడ్మాతో పాటు భారీగా మావోయిస్టులు కర్రెగుట్టల్లో ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. మూడు రోజులుగా ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక ఆపరేషన్ తో వణికిపోయిన మావోలు కర్రెగుట్ట ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని వేడుకున్నారు. మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేష్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సరిహద్దులో కొనసాగుతున్న సైనిక ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని ఆ లేఖలో ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఆపరేషన్ కగార్ కు సన్ స్ట్రోక్ ముప్పు తలెత్తింది. ఎండలు దంచికొడుతుండడంతో జవాన్లు వడదెబ్బకు గురవుతున్నారు. బీజాపూర్ తెలంగాణ సరిహద్దులో కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలు వడ దెబ్బ బారిన పడుతున్నారు. 40 మంది జవాన్లు వడదెబ్బతో డీ హైడ్రేషన్ కు గురయ్యారు. జవాన్లను ఆర్మీ హెలికాప్టర్ లో భద్రాచలం హాస్పిటల్ కు తరలించారు.

## ఓదెల-2 చిత్రానికి భారీ షాక్

హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ఓదెల-2 చిత్రానికి భారీ షాక్ తగిలింది. ఈ చిత్రంలో కులం పేరుతో ఉన్న అభ్యంతరకరమైన దృశ్యాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ కమిషనర్‌కు బీసీ కమిషన్ ఫిర్యాదు చేసింది. అదేవిధంగా ఆయా సన్నివేశాలను తొలగించాలని ప్రాంతీయ సెన్సార్ బోర్డు కమిషన్ సూచించింది. ఈ నెల విడుదలైన ఓదెల-2 సినిమాలో ఒక వివాహ సన్నివేశంలో సర్పంచ్ 116 రూపాయలు కానుక రాయించిన విషయమై జరిగిన వాద ప్రతివాదనలో పిచ్చగుంట్ల కులం పేరును అభ్యంతరకరంగా వాడినట్టు తమ దృష్టికి వచ్చిందని బీసీ కమిషన్ పేర్కొంది. ఈ విషయంపై శుక్రవారం పిచ్చగుంట్ల కులానికి చెందిన పి.మల్లేష్ అనే వ్యక్తి బీసీ కమిషన్‌కు ఫిర్యాదు చేసారని తెలిపిన కమిషన్ ఆ సన్నివేశంలోని అభ్యంతరకర పదాలను తొలగించాలని కోరినట్టు వెల్లడించింది. అయితే ఈ విషయంపై ఇదివరకే అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, ఇంతవరకు ఎటువంటి ఎఫ్ఐఆర్ చేయలేదని తెలిపారు. ఈ విషయమై కమిషన్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఒక లేఖ రాస్తూ వెంటనే దర్యాప్తు చేసి ఆ సినిమా ప్రొడ్యూసర్, డైరెక్టర్, రచయిత, ఆ అభ్యంతర పదాలను వాడిన నటులపై చర్యలు తీసుకోవాలని కమిషన్ కోరింది. ఫిలిం సెన్సార్ బోర్డు ఈ అభ్యంతరకర పదాలు ఉన్నటువంటి చిత్రాన్ని, ఆ పదాలు తొలగించకుండా కూడా సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వడాన్ని కమిషన్ తప్పు పట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం సినిమా థియేటర్‌లో నడుస్తున్నందున ఇకపైన జరిగే చిత్ర ప్రదర్శనలో ఈ అభ్యంతర పదాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. తెలంగాణ డిజిపికి కూడా ఈ ఉత్తరం కాపిని పంపిస్తూ వెంటనే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించింది. అయితే ఈ వ్యవహారంపై స్పందించిన సెన్సార్ బోర్డు అధికారి రాహుల్ గొలీకర్ ఆ సన్నివేశములోని అభ్యంతరకర పదాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు.

## మోడల్ స్కూళ్లలో అడ్మిషన్ టెస్ట్ షెడ్యూల్ రిలీజ్

మొదటి పేజీ తరువాయి

నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష జరగనుంది. మోడల్ స్కూల్స్ డిపార్ట్మెంట్ అధికారిక వెబ్ సైట్ లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంచారు అధికారులు. రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న 194 మోడల్ స్కూల్ లల్లో 19,400 సీట్లను ఈ పరీక్ష ద్వారా కేటాయిస్తారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం

**కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**



ఆత్మకూర్ ఏప్రిల్ 25 తీన్మార్ న్యూస్:- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా బిజెపి పార్టీ నాయకుల కార్యకర్తలు పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదామని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పలు సూచన సలహాలను కార్యకర్తలకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పహాల్గం యాత్రికులపై ఉగ్రవాదులుదాడి చేసిన సంఘటనపై వారు తీవ్రంగా ఖండించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి అశోక్ భూపాల్,మణి వర్ధన్ గౌడ్, అశోక్ నంద, విజయ్ కుమార్, ఆనంద్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడితే సహించం

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**



ఆత్మకూరు ఏప్రిల్ 25 తీన్మార్ న్యూస్:- కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై చిన్న చూపు చూడడం సరైనది కాదని ధాన్యం కొనుగోలు ద్వారా ధాన్యాన్ని ఎలాంటి తేమశాతం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులకు ఇస్తానన్న బోనస్ ఎక్కడ అని ప్రశ్నించారు. అనంతరం రైతుల దగ్గరకి వెళ్లి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ధాన్యం కొనుగోలు ద్వారా వెంటనే దాన్నే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి వెంట బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పోగొట్టుకున్న సెల్ఫోన్ బాధితునికి అందజేత

**సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ**

**ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ వి నరేందర్**



ఆత్మకూరు ఏప్రిల్ 25 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామానికి చెందిన కురువ నాగన్న గత నెల 26వ తేదీన తన ఫోన్లో ఇంట్లో పెట్టి పడుకొని ఉండగా ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు తమ ఫోన్ను దొంగలించుకొని వెళ్లారు వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా శుక్రవారం రోజు ఆత్మకూర్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితుని ఫోన్ నీ గద్వాల జిల్లా గద్వాల మండలం వెంకటాపురం గ్రామంలో ట్రాస్ చేసి బాధితునికి శుక్రవారం రోజు ఫోన్ను అప్పగించడం జరిగిందని ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ వి.నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్ నీ పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగలించిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో తమ ఫోన్ యొక్క వివరాలు నమోదు చేయవలసిందిగా సూచించారు.

# పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో రివ్యూ మీటింగ్

**ఉపాధి హామీ ఈజీఎస్ రాజీవ్ వికాసం నర్సరీల నిర్వహణపై సిబ్బందికి సూచన**



కాటారం, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు ఏజీఎస్ సిబ్బందితో ముఖ్యమైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పనులు నర్సరీలు రాజు యో వికాసం ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ సంబంధించిన అంశాలపై ఎంపీడీవో అడ్డూరి బాబు సమావేశం నిర్వహించి ఈజీఎస్ పనులు వాటి నిర్వహణ ప్రజలకు చేరువయ్యే విధంగా దీనిని ప్రజలు ఉపయోగించుకునే విధంగా నిర్వహణ జరగాలని అదేవిధంగా నర్సరీల అభివృద్ధి నిర్వహణ చెట్ల పెంపకం కాపాడుకునే విధంగా నిర్వహణ చేయాలని రాజు యోగి కోసం ఇంద్ర మహిళ వెరిఫికేషన్ పెన్షన్లు తదితర కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించి అధికారులు కిందిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలందరూ ఉపయోగించుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులు అందరూ ఈజీఎస్ సిబ్బంది మొత్తం ఆ పనిలో నిమగ్నమై అభివృద్ధి నిర్వహణపై దృష్టి సారించాలని అవి విజయవంతంగా నిర్వాణ జరిగా జరిగే విధంగా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 24 గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది తోపాటు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారానికి "భూ భారతి చట్టం గొప్ప వేదిక

**సామాన్య ప్రజలకు అందుబాటులో నూతన చట్టం**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**రెవెన్యూ సదస్సు వేదికగా పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళి**

**చారిత్రాత్మకమైన గొప్ప చట్టం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం**

**క్షేత్రస్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం**

**నారాయణపురం, పెరువాడ గ్రామాల భూ సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తాం**

**శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు శుక్రవారం మహబూబాబాద్, కేసముద్రం మండలాల రైతు వేదికలలో, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అని, సామాన్య ప్రజలకు క్షేత్రస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా

పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్‌హచేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజనల్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చుని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చుని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.హాపితి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం జరుగుతుందన్నారు, నారాయణపురం, పెరువాడ గ్రామాల భూ సమస్యల పరిష్కారం కోసం నూతన చట్టం ఎంతో ఉపయోగపడుతుందని, అవసరమైతే ముఖ్యమంత్రి గారితో స్వయంగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. గత ధరణి వ్యవస్థ నిర్లక్ష్యం వలన అనేక మంది రైతులు ఇబ్బందుల పాలు అయ్యారని, ప్రస్తుత చట్టం ద్వారా క్షేత్రస్థాయిలోనే భూ సమస్యను పరిశీలించి పరిష్కరించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని మే జూన్ నెలలో పూర్తిస్థాయిలో భూభారతి చట్టం అమలులోకి రానుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజే ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారని గుర్తుకు చేశారు, తన వద్దకు వచ్చే సమస్యలు 80% భూ సమస్యలు మాత్రమే ఉండేవని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వం మంత్రివర్గం తీసుకున్న గొప్ప చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అని అన్ని సమస్యల పరిష్కారానికి వేదిక అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది.

గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు. ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించింది. గ్రామ, మండల, డివిజనల్ స్థాయి, జిల్లాస్థాయి లలో దరఖాస్తులను పరిశీలించి ఎవరి పరిధిలో ఉంటే వారే పరిష్కరించడానికి కోసం నూతన చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అందుకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించుకోవడం జరుగుతుందని అన్నారు. ఎవరికి కేటాయించిన సమయాలలో వారు పక్కాగా సమస్య పరిష్కరించాలన్నారు. విప్లవాత్మకమైన ఈ పథకం ద్వారా సామాన్య రైతు ప్రతి ఒక్కరు న్యాయమైన ఉచిత సేవలను త్వరితగతిన పొందుతారని సూచించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సూచనల మేరకు గ్రామసభలు నిర్వహించి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, రైతులు వెంకన్న, యాకూబ్ రెడ్డి, తదితరులు భూ సమస్యల పరిష్కారం కోసం అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ ఎమ్మెల్యే అదనపు కలెక్టర్లు సమాధానం ఇచ్చారు. ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహామూర్తి, స్థానిక తహసిల్దారులు భగవాన్ రెడ్డి, రాగం ఎర్రయ్య, ఎంపిడిఓలు రఘుపతి రెడ్డి, క్రాంతి, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# పీహెచ్సీ పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవంగా ర్యాలీ






మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ 2008 నుండి ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రజలలో మలేరియా నివారణ పైన అవగాహన కల్పించి వివిధ శాఖల సమన్వయంతో పునరంకితులై ప్రపంచవ్యాప్తంగా మలేరియాని నిర్మూలించాలన్నారు. భారతదేశంలో 2030 సంవత్సరం వరకు మలేరియాని నిర్మూలించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్రం మరియు మహబూబాబాద్ జిల్లాలో మలేరియా వ్యాధిని తగ్గించడంలో గణనీయమైన ప్రగతిని సాధించిందనీ తెలిపారు. 2030 నాటికి భారత దేశంలో మలేరియా పూర్తిగా నిర్మూలనకై నిబద్ధతగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు, దోమల ద్వారా మలేరియా, ఫైలేరియాసిస్, డెంగీ, మెదడువాపు, చికును గున్యా, జికా లాంటి వ్యాధులు వ్యాపిస్తాయనీ మన ఇల్లు మరియు పరిసరాలలో సాధారణంగా అనాఫిలస్, క్యూలెక్స్ ఈడిస్, మాన్సోనియా దోమలు పెరుగుతాయనీ అన్నారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దోమల నివారణకు సహకరించి, దోమల బారినుండి కాపాడుకోవటమే కాక దోమల వలన వ్యాపించు వ్యాధుల నుండి తప్పించుకోవాలని ఇంటిలో గాని, ఇంటి ఆవరణలోగాని నీళ్ళ కుండీలు, బావుల మీద దోమలు గుడ్లు పెట్టకుండా మూతలు పెట్టాలనీ కనీసం వారానికొకసారి నీరు నిలువ చేసే పాత్రలను ఖాళీ చేయాలనీ, డ్రైడే ను పాటించాలనీ ఇంటి ఆవరణలో నీటి గుంటలు లేకుండా చూడాలన్నారు. ఇంటిపై ఉన్న ఓవర్హెడ్ ట్యాంకుల పైన దోమలు గ్రుడ్లు పెట్టకుండా మూతలు పెట్టాలనీ, సెప్టిక్ ట్యాంక్ గొట్టం, గ్యాస్ సైడ్లైన్ పైన పలుచని బట్ట చుట్టాలి. దీనివలన దోమల నివారణ జరుగుతుందనీ పేర్కొన్నారు .ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సబ్ సెంటర్ లలో, ANM, ASHA మరియు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో RDT మలేరియా నిర్ధారణ పరీక్షల కిట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి, కురివి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీహరి, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు పురుషోత్తం గీత ఎంపీహెచ్ఇఓ కేఎల్ఎన్ స్వామి గౌస్, సూపర్వైజర్లు ఫయిముద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ రైతుల అభివృద్ధికి మార్గం: కె.వి.యన్. రెడ్డి





వనపర్తి, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): రైతులు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం ద్వారా స్థిరమైన ఆదాయం మరియు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులను సులభంగా పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ మెంబర్ కె.వి.యన్. రెడ్డి అన్నారు. పెద్దమందడి రైతు వేదిక వద్ద శుక్రవారం నిర్వహించిన పాడి పరిశ్రమపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పాడి పరిశ్రమ ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆదాయం పొందే అవకాశముందని చెప్పారు. ఇది రైతులకు నిత్యావసర ఖర్చుల నిర్వహణలో ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. పశువుల నుంచి వచ్చే పాలు, ఎరువులు రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. డైరీ ప్రారంభ దశలో రైతులు తక్కువ ఖర్చుతో 1 లేదా 2 ఆవులు లేదా బర్రెలతో ప్రారంభించాలన్నారు. ఒక్కసారిగా 50 నుంచి 100 పశువులు కొనుగోలు చేయడం వల్ల ఆర్థిక భారం పెరిగి నష్టాలు ఎదురయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. మొదట రెండు పశువులతో మొదలెట్టి, మూడు నెలల తర్వాత మరిన్ని పెంచడం వల్ల లాభదాయకంగా ఉంటుందన్నారు. పశువులకు సమపాళ్లలో పోషకాహారం అందించడం వల్ల పాల దిగుబడి పెరిగి రైతుల ఆదాయం మరింత మెరుగవుతుందని పేర్కొన్నారు. డైరీ ద్వారా వచ్చే ఎరువును పొలాల్లో ఉపయోగించటం వల్ల భూమి సారవంతం కావడం, వ్యవసాయ ఉత్పత్తిలో మెరుగుదల సాధ్యమవుతుందన్నారు. రైతులకు సహకరించేందుకు బ్యాంకులు ముందుకు రావాలన్నారు. ఇప్పటికే అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా దేశానికి రూ.లక్ష కోట్ల నిధులు లభించాయని, రాష్ట్రానికి దాదాపు రూ.3000 కోట్లు వచ్చినట్టు తెలిపారు. వాటిలో భాగంగా రూ.5 కోట్లు షూరిటీ లేకుండా అప్పుగా రైతులకు అందించామని చెప్పారు. దీనిపై బ్యాంకులు దృష్టి పెట్టి మరింత మేలు చేయాలన్నారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ ఇచ్చే యోచనలో ఉందని వెల్లడించారు. డైరీ పరిశ్రమ రైతులకు ఆర్థిక భద్రత కలిగించే స్థిర ఆదాయ మార్గమని ఆయన స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణారెడ్డి, టీజీవీబీ మైకాంత్, ఎల్డీఎం శివ, యూనియన్ బ్యాంక్ చీఫ్ రమేష్, డిసిసిబి కొత్తకోట ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే టోల్ ప్లాజా పరదాల కింద సిబ్బంది అవస్థలు

**పట్టించుకోని కాంట్రాక్టర్**

**దంచికోడుతున్న ఎండల మధ్య సిబ్బంది**

**విలైనంత త్వరగా టోల్ క్యాబిన్ మరమ్మత్తులు అవసరం**

కాటారం, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి టోల్ ప్లాజాలో వసతులు లేక లోపల ఫ్యాన్లు ఫ్యాన్లు ఉన్నా లేనట్టే లోపల వేడి బయటకు వెళ్లకుండా లోపలిది లోపలే ఉంటూ చాలా ఇబ్బంది పడుతూ అవస్థల గురవుతున్నారు. తాగనీకి వాటర్ లేక ఇబ్బంది పడుతున్న టోల్ పద్ధతి సిబ్బంది సిబ్బందికే సరిగ్గా వసతులు లేకపోవడం అవమానకరం, రాత్రంనక పగలనకా సిబ్బంది ఎండలు దంచికొడుతున్న వేల కష్టపడుతుంటే వారిని పట్టించుకోని కాంట్రాక్టర్స్ విలైనంత త్వరగా సిబ్బందికి సౌకర్యార్థం టోల్ క్యాబిన్ ని మరమ్మత్తులు చేయాలి.





# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

**కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ**

**30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు**




ములుగు జిల్లా, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామం లోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలసి మండల పరిధి లోని కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ చెక్కులను 15 మంది లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పలనాయుడు, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్, స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటిస్తాం

**హిందువులపై తెగపడ్డ ఉగ్రవాదులను వదిలిపెట్టద్దు**



సిద్ధిపేట, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): కాశ్మీర్లో హిందువులపై ఉగ్రవాదులు దాడి చేసి అత్యంత పాషవికంగా మనవాళ్లను చంపడం దారుణమని భారతదేశం దీనిపైన బదలా తీసుకోవాలని హనుమాన్ దీక్ష గురు స్వాములు బీఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు శుక్రవారం నాడు హనుమాన్ దీక్ష స్వాములతో కలిసి ప్రెస్ నోట్ విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ పాకిస్థాన్కు భారతదేశమంటే చులకన అయిందని తరతరాలుగా పాకిస్తాన్ ఉగ్ర మూకలు భారత పౌరులను చంపుతున్నారని పాకిస్తాన్ కు సరైన గుణపాఠం చెప్పకపోవడమే భారతదేశం పైన పాకిస్తాన్ ఉగ్రవాదులు తెగ పడుతున్నారని ఇలాంటి దుశ్చర్యలను సహించేది లేదని అవసరం అనుకుంటే భారత ప్రజలు పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి చేతికో కర్ర చొప్పున తీసుకొని పాకిస్థాన్ను నామరూపాలు లేకుండా చేయడానికి కంకణ బదులు కావాలని దాడి జరిగిన ప్రతిసారి కేంద్ర ప్రభుత్వాలు నిమ్మకు నేరెత్తినట్టుగా ఉంటున్నాయని ఈ దాడుల్ని ఇంకా ఎన్నాళ్లు భరిస్తామని ఇక ఉపేక్షించకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ప్రపంచ పటంలో పాకిస్తాన్ పేరు లేకుండా చేయాలని శ్రీరామ హనుమాన్ భక్తులుగా భారత పౌరులుగా మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అదేవిధంగా ఉగ్రదాడిలో చనిపోయిన వారికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబాలకు మా సానుభూతిని ప్రకటిస్తున్నామని హనుమాన్ దీక్ష స్వాములు అన్నారు ఈ కార్యక్రమంలో నాగరాజు శ్రీనివాస్ రమేష్ సాయి వినయ్ హనుమాన్ దీక్ష స్వాములు ఉన్నారు.

# ఉగ్రదాడులకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించిన ముస్లిం యువకులు







పెద్దమందడి, ఏప్రిల్ 25 తీన్మార్ న్యూస్: కశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద దాడులకు నిరసనగా, పెద్దమందడి మండల కేంద్రంలో ఈ రోజు ముస్లిం యువత ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించబడింది. ఉగ్రదాడుల వల్ల అమాయక ప్రజలు, భద్రతా బలగాలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితిని గమనిస్తూ, దానికి వ్యతిరేకంగా సంఘీభావాన్ని తెలియజేస్తూ యువకులు నల్ల బ్యాడ్జీలు ధరించారు. ఈ కార్యక్రమంలో..మొహిల్, తన్వీర్, అల్తాఫ్,అఫ్రిద్, ఆజాం (చుమ్ము) ఎండి అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంతో సింగరేని కాలరీస్ అధికారుల అవగాహన ఒప్పందం

**కలెక్టర్ ను కలిసిన సింగరేణి అధికారులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): మణుగూరు సింగరేణి అధికారులు శుక్రవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని ఐడిఓసీలో కలిశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టు వాగు మరియు మెట్ల వాగు, పూడిక తీత పనులు మరియు మణుగూరు మున్సిపాలిటీ అంతా కూడా వరద ప్రభావిత ప్రాంతానికి గురి కాకుండా కట్టుదిట్టమైనటువంటి ఏర్పాట్లు చేయడానికి కలెక్టర్ ని కలిసి ప్రభుత్వంతో 83.25.లక్షలు కు గాను ఎం ఓ యు చేసుకున్నారు. సింగరేణి కాలరీస్ వలన సంస్థ చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలలో అందరికీ కూడా విద్య, వైద్య సహాయం ఉద్యోగ సౌకర్యాలు కల్పిస్తూ చెరువులు, కుంటలు, వ్యవసాయం మౌలిక వసతులు తదితర అనేక ఇటువంటి సదుపాయాలు ప్రజలకు కల్పిస్తున్నందుకు సింగరేణి అధికారులను కలెక్టర్ అభినందించారు.

# దశ దిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు బొచ్చు సమ్మయ్య

ములుగు, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో ఇటీవల మృతి చెందిన కారుకూరి రమ దశ దిన కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు బొచ్చు సమ్మయ్య హాజరై పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆయనతో పాటు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు, డి వై ఎఫ్ ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్, కల్యాణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో వడ్ల బస్తాలు సిద్ధం, కానీ లారీల లోడ్ శూన్యం

**నిర్లక్ష్యం ఎవరిది?కాంట్రాక్టర్ దేనా?**

పెద్దమందడి ఏప్రిల్ 25 తీన్మార్ న్యూస్: పెద్దమందడి మండలంలోని మిగతా గ్రామాలలో సింగల్ విండో వడ్ల కొనుగోలు కేంద్రాలు సమర్థంగా పనిచేస్తున్నాయి. వడ్ల బస్తాలు నింపి, తక్షణమే లోడ్ చేసి రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. కానీ అల్వాల్ గ్రామంలో మాత్రం గత 5 రోజులుగా వడ్ల బస్తాలు నిల్వ ఉండేలా వదిలేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ..ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “మిగతా గ్రామాల్లో సరే, కానీ మన గ్రామంలో మాత్రం ఎందుకు నిర్లక్ష్యం? లారీలు ఎందుకు పంపడం లేదు? “ అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వడ్ల బస్తాలు పూర్తిగా నింపబడినప్పటికీ, వాటిని తరలించడానికి లారీలు రాకపోవడం వల్ల, తాము ఎండలో కాపలా కాస్తున్న పరిస్థితి ఏర్పడింది. వర్షం వస్తే పంట నాశనమవుతుందని వారు భయపడుతున్నారు. “ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమా? లేక కొనుగోలు కేంద్రాలాదా? రైస్ మిల్లర్లా నిర్లక్ష్యమా? ఎవరి తప్పైనా సరే, బాధ మాత్రం రైతులదే అవుతోంది,” అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం లారీలు సమయానికి పంపకపోవడం వల్ల బస్తాలు నిల్వచేయడానికీ సౌకర్యం లేక, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వడ్లని భద్రపరచుకునేందుకు తీసుకొచ్చిన కవర్ల(పడేళ్ళ)కిరాయి పెరుగుతుందన్నారు. అధికారులను వెంటనే స్పందించి..లారీలను వడ్ల లోడ్ కై...లారీలను పంపాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకూ సిద్ధమేనని ..రైతులు అధికారులను..హెచ్చరిస్తున్నారు.

# భూములు కోల్పోయిన రైతులతో కలెక్టర్ ఆధ్వర్యంలోఆర్బిట్రేషన్



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పోయిన గీసుకొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టరేట్ మరియు మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల ఆర్బిట్రేషన్ పూర్తయిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ ఆర్బిట్రేషన్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్టీవో సత్యపాల్ రెడ్డి, గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన చలో వరంగల్ పాదయాత్ర

**జెండా ఊపి ప్రారంభించిన మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**




ములుగు, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని హనుమాన్ గుడి ముందు నుండి చలో వరంగల్ .%దీ.=.ూ%. పార్టీ (25వ) రజతోత్సవ సభకు పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభను గ్రామ గ్రామాన పండగ వాతావరణం. ఇప్పటికే సిద్ధమవుతున్న పల్లెలు పట్టణాలు. దేశంలోనే అతిపెద్ద సభగా రికార్డు సృష్టించే అవకాశం ఉందని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 27వ తేదీ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి. లో నిర్వహించే రజితోత్సవ సభకు సుమారు 1300 ఎకరాల సువిశాలమైన ప్రదేశంలో భారీ ఎత్తున ఏర్పాట్లు కొనసాగుతున్నాయని అన్నారు. సమైక్య రాష్ట్రంలో పాలకులంతా ఏ పార్టీ అయినా తెలంగాణను అన్ని రంగాల్లో అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేక తనకున్న అన్ని పదవులకు రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2021 ఏర్పాటు చేసిన పార్టీ %దీ.=.ూ%. పార్టీ ఆ పార్టీ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 10 సంవత్సరాల తెలంగాణ సుభిక్షం పాలన చేసిన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆధ్వర్యంలో చలో వరంగల్. ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వరంగల్ జరిగే 25వ సంవత్సరాల రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు వెంకటాపూర్ మండల నాయకులు పాదయాత్ర ప్రారంభించడం శుభ పరిణామం అని అన్నారు. రజితోత్సవ సభను విజయవంతం చేయుటకు సబ్బండవర్గాలు ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ మాజీ మండల అధ్యక్షుడు అర్జున నాయక్ పిఏసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ మండల కార్మిక శాఖ అధ్యక్షులు మహేందర్ మైనార్టీ అధ్యక్షులు అస్లాం మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్ పట్టణ అధ్యక్షులు నర్రా భద్రయ్య లక్ష్మీదేవి పేట మాజీ సర్పంచ్ గట్టు కుమార్ మాజీ ఎంపిటిసిలు సర్పంచులు ప్రజాప్రతినిధులు అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతుల ఆవేదన చాలా ఉంది

**ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదు**

**భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలులో రైతుల ఆవేదన చాలా ఉందని, ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, డిఆర్డీఏ, సహకార, వ్యవసాయ, సింగిల్ విండో చైర్మన్, ట్రాన్స్ పోర్టర్లుతో యాసంగి దాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి దగ్గర సమస్యలున్నాయని, సరిదిద్దుకోవాలని సూచించారు. నేను రైతుల పడుతున్న ఇబ్బందులు చెపుతున్నానని, పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని, రైతులకు నష్టం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో జరిగే సంఘటనలు తాను చెప్తున్నానని రైతులను ఇబ్బందులు పెడితే ఈ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. గన్ని బస్తాలు తగ్గించి ఇస్తున్నారని సింగిల్ విండో చైర్మన్లు ఎమ్మెల్యే దృష్టికి తేగా తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిఎం ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో పరదాలు, టార్పాఫలిన్లు, కాంటాలు ఇవ్వడం లేదని అలాట్మెంట్ కూడా చేయడం లేదని తక్షణమే ఇవ్వకపోతే చర్యలు తీసుకుంతామని హెచ్చరించారు. తప్పులు జరుగుతే ఎందుకు చర్యలు తీసుకోవద్దని ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి సకాలంలో దాన్యం రవాణాలో ఇబ్బందులు వస్తే బ్లాక్ లిస్టులో పెడతామని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లును హెచ్చరించారు. ధాన్యం రవాణా వాహనాలకు జీపీఆర్ఎస్ పెట్టాలని, ఆర్టిఓ ద్వారా తనిఖీ చేపిస్తామని తెలిపారు. అన్ని వాహనాలు నంబర్లతో సహా డ్రైవర్ ఫోన్ నంబర్లు ఇవ్వాలని సూచించారు. ధాన్యం కొనుగోలు జరిగి ట్రక్ షీట్ ఇచ్చిన తరువాత రైతులకు భాద్యత లేదని, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లదే భాద్యతని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డిఆర్డివో నరేష్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, సింగిల్ విండో చైర్మన్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం పర్యటన



జనగామ జిల్లా, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ప్రేమ్ కుమార్, సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ బోర్డు, తెలంగాణ హైదరాబాద్, డా. అహ్మద్, ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ నేతృత్వం లోని స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం జనగామ జిల్లా లోని జనరల్ ఆసుపత్రి జనగామ, కేంద్రీయ ఔషధ స్టోర్స్, UPHC జనగామ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగాలఘనపూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘునాథపల్లి లను సందర్శించి భౌతికంగా ఉన్న మందుల స్టాక్ ను e-Aushadhi ఆన్లైన్ పోర్టల్ లో ఉన్న స్టాక్ తో పోల్చి చూడడం జరిగినది. రిజిస్టర్ లు, రికార్డ్ లను తనిఖీ చేసి వాటిని ఎప్పటికప్పుడు నమోదు చేయవలెనని సూచించారు. ఆరోగ్య కేంద్రాలలో మందులు కొరత లేకుండా మందులను ఇండెంట్ పెట్టుకొని ఎప్పటికప్పుడు తెప్పించుకొని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ బృంద పర్యటనలో డా.కె.మల్లిఖార్జున్ రావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ లు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక వేగవంతం కావాలి

### అర్హులైనను మాత్రమే గుర్తించండి.. వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ నియోజకవర్గంకు సంబందించి.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కై జరుగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన మీద స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరామ్ ,హౌసింగ్ పి డి మాతృనాయక్ , డి ఈ, ఏ ఈ,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎంపీడీఓ లు, పి ఆర్ ఏ ఈ, మండల వ్యవసాయ అధికారులు లతో శుక్రవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయి లో జరుగుతున్న లబ్ధిదారుల ఎంపిక పరిశీలన గురించి జనగామ నియోజకవర్గ పరిధిలోని మండలాల వారీగా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత మంది ని వెరిఫికేషన్ చేసారు. ప్రభుత్వ నియమ నిబంధనల ను పాటిస్తున్నారా లేదా అని అడిగారు. పూర్తి పారదర్శకంగా పరిశీలన జరగాలని, ఈ నెల 29 లోగ వెరిఫికేషన్ పూర్తి చేయాలని మే 2 న గ్రామ పంచాయతీ లో అర్హుల జాబితా ని ప్రదర్శించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వెరిఫికేషన్ టీంలో ఉన్న ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి, పంచాయతీ రాజ్ %ూజు%, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ డి ఈ, %ూజు%, తదితరులు సమన్వయము గా పని చేసి ప్రభుత్వ ఆదేశాలు,నియమ నిబంధనల మేరకు అర్హులైన లబ్ధిదారులను మాత్రమే గుర్తించాలని కలెక్టర్ తెలిపారు.

# రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

### అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు

### మంత్రి పొంగులేటి హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఏ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( వయస్సు 34), మచ్చ సురేష్ ( వయస్సు 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుండి తన పిఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సింధు జలాలు ఆపేస్తే మీ ఊపిరి ఆపేస్తాం

### మోడీ లక్ష్యంగా హఫీజ్ ప్రేలాపనలు

**లాహోర్, ఏప్రిల్ 25:** పాకిస్థాన్ బేస్డ్ ఉగ్రవాద సంస్థ లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ ముహమ్మద్ సయీద్ కారుకూతలు కూశాడు. పీఎం మోదీ టార్గెట్ గా పిచ్చి ప్రేలాపనలు చేశాడు. సింధు జలాలను ఆపేస్తే, మీ ఊపిరాపేస్తామంటూ ఉన్మాదపే ప్రేలాపనలు పేలాడు. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి వెనుక కూడా 26/11 ముంబయి దాడుల మాస్టర్ మైండ్.. హఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు గుర్తించిన సంగతి తెలిసిందే. హఫీజ్ ముహమ్మద్ సయీద్ పాకిస్తానీ తీవ్రవాది. లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా పాకిస్తాన్ నుండి పనిచేస్తోంది. ఈ విభాగానికి తొలినాళ్లలో షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి లష్కరే చీఫ్ హఫీజ్ సయ్యద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. డిప్యూటీ హెడ్‌గా సైఫుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ ఇరూ పాక్ నుంచే ఎల్ఈటీ కార్యకలాపాలను నడిపిస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. పాక్ సైన్యం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ టీఆర్ఎఫ్ గ్రూపులకు సైద్ధాంతికపరమైన మద్దతు మాత్రమే కాదు.. అన్నిరకాలుగా మద్దతు ఇస్తున్నాయని భారత గూఢచార సంస్థలు నిగ్గుతేల్చాయి.

# ప్రశ్నల యొక్క క్రమబద్ధమైన జాబితాయే ప్రశ్నావళి

- సామాజిక శాస్త్ర పరిశోధనలో సాంకేతికత కీలకం
- ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొ.పి. నరసింహారావు
- హెచ్ఓడి ప్రొ.శ్రీనివాసరావు పెదమళ్ళ ఆధ్వర్యంలో 5వ రోజు కార్యక్రమం
- 5వ రోజు విజయవంతమైన రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం



హనుమకొండ కేయు, ఏప్రిల్ 25 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐదో రోజు జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. పింగళి నరసింహారావు మెథడ్స్ ఆఫ్ డాట కలెక్షన్ అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు అబ్జర్వేషన్, ఇంటర్వ్యూ, క్వశ్చనేర్ అనే వివిధ రకాల పద్ధతులు ద్వారా సమాచారాన్ని క్షేత్రస్థాయి నుండి సంగ్రహించవలసి వస్తుందని తెలియజేస్తూ ప్రస్తుత తరుణంలో సామాజిక శాస్త్ర పరిశోధనలో ఇంటర్నెట్, సాంకేతిక పరిజ్ఞానం, విషయపరిజ్ఞానాన్ని ఒక క్రమ పద్ధతిలో క్రోడీకరించడానికి దోహదం చేస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఒడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక శాస్త్ర పరిశోధనలో మూడు పద్ధతులు కీలకం

### పరిశీలన, ప్రశ్నావళి, ఇంటర్వ్యూ .. ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొ.పి. నరసింహారావు

పరిశోధకులు క్షేత్రస్థాయి నుండి సమాచారం సేకరించేటప్పుడు ఉపయోగించే ముఖ్యమైన పద్ధతులైన పరిశీలన, ఇంటర్వ్యూ, మరియు ప్రశ్నావళి గురించి మీరు తెలుసుకోవాలి. ఈ మూడు పద్ధతులు సామాజిక శాస్త్ర పరిశోధనలో కీలకమైన పాత్ర పోషిస్తాయి.

**పరిశీలన (Observation):**

ఈ పద్ధతిలో పరిశోధకుడు ఒక నిర్దిష్ట సామాజిక సందర్భాన్ని లేదా సమూహాన్ని నేరుగా గమనించి, వారి ప్రవర్తనలు, పరస్పర చర్యలు మరియు సంఘటనలను నమోదు చేస్తారు.

**పరిశీలన రెండు రకాలుగా:**

**పాల్గొనే పరిశీలన (Participant Observation):** పరిశోధకుడు తాను గమనిస్తున్న సమూహంలో ఒక సభ్యునిగా పాల్గొంటాడు. దీని ద్వారా లోతైన అవగాహన పొందవచ్చు, కానీ పరిశోధకుడి వ్యక్తిగత దృక్పథం ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

**పాల్గొనని పరిశీలన (Non-Participant Observation) :** పరిశోధకుడు సమూహంలో పాల్గొనకుండా బయటి నుండి గమనిస్తాడు. ఇది మరింత వస్తునిష్ఠంగా ఉండవచ్చు, కానీ అంతర్గత దృక్పథాన్ని పొందడం కష్టం కావచ్చు.

**పరిశీలన గుణాత్మక (qualitative) :** డేటాను అందిస్తుంది, ఇది ఒక నిర్దిష్ట సామాజిక సందర్భం యొక్క సమగ్ర చిత్రాన్ని రూపొందించడానికి సహాయపడుతుంది.


**ఇంటర్వ్యూ (Interview):**

ఇంటర్వ్యూ అనేది పరిశోధకుడు మరియు ప్రతివాది మధ్య జరిగే ముఖాముఖి సంభాషణ. దీని ద్వారా వ్యక్తిగత అనుభవాలు, అభిప్రాయాలు మరియు దృక్పథాలను సేకరించవచ్చు.

**ఇంటర్వ్యూలు వివిధ రకాలుగా ఉంటాయి:**

**నిర్మాణాత్మక ఇంటర్వ్యూలు (Structured Interviews):** ముందుగా నిర్ణయించిన ప్రశ్నల జాబితాను ఖచ్చితంగా అనుసరిస్తారు. ఇది డేటాను ప్రామాణీకరించడానికి మరియు పోల్చడానికి సహాయపడుతుంది.

**అసంఘటిత ఇంటర్వ్యూలు (Unstructured Interviews):** పరిశోధకుడికి ఒక సాధారణ అంశం ఉంటుంది, కానీ ప్రశ్నలు మరియు సంభాషణ యొక్క క్రమం ప్రతివాది యొక్క సమాధానాలపై ఆధారపడి మారుతుంది. ఇది లోతైన మరియు ఊహించని సమాచారాన్ని వెలికి తీయడానికి ఉపయోగపడుతుంది.



**సెమీ-స్ట్రక్చర్డ్ ఇంటర్వ్యూలు (Semi-structured Interviews):** కొన్ని ముందుగా నిర్ణయించిన ప్రశ్నలు ఉంటాయి, కానీ పరిశోధకుడు అవసరమైతే అదనపు ప్రశ్నలు అడగడానికి లేదా అంశాలను మరింత లోతుగా అన్వేషించడానికి స్వేచ్ఛను కలిగి ఉంటాడు.

ఇంటర్వ్యూలు గుణాత్మక మరియు కొన్నిసార్లు పరిమాణాత్మక (quantitive) డేటాను అందిస్తాయి.

**ప్రశ్నావళి (Questionnaire):**

ప్రశ్నావళి అనేది ప్రతివాదులు స్వయంగా పూర్తి చేసే ప్రశ్నల యొక్క ఒక క్రమబద్ధమైన జాబితా. ఇది పెద్ద సంఖ్యలో వ్యక్తుల నుండి తక్కువ సమయంలో డేటాను సేకరించడానికి చాలా సమర్థవంతమైన పద్ధతి.

**ప్రశ్నావళిలో వివిధ రకాల ప్రశ్నలు ఉండవచ్చు:**

**మూసి ఉన్న ప్రశ్నలు (Closed-ended Questions):** ప్రతివాదులకు నిర్దిష్ట సమాధానాల నుండి ఎంచుకోవడానికి ఎంపికలు ఇస్తారు (ఉదాహరణకు, అవును/కాదు, బహుళ ఎంపికలు). ఈ రకమైన ప్రశ్నలు పరిమాణాత్మక డేటాను ఉత్పత్తిస్తాయి.

**తెరిచిన ప్రశ్నలు (Open-ended Questions):** ప్రతివాదులు తమ స్వంత మాటల్లో సమాధానం ఇవ్వడానికి అనుమతిస్తారు. ఈ రకమైన ప్రశ్నలు గుణాత్మక డేటాను ఉత్పత్తిస్తాయి.

ప్రశ్నావళి రూపకల్పన చాలా ముఖ్యమైనది. ప్రశ్నలు స్పష్టంగా, సంక్షిప్తంగా మరియు నిష్పక్షపాతంగా ఉండాలి.

ఈ మూడు పద్ధతులు పరిశీలన, ఇంటర్వ్యూ మరియు ప్రశ్నావళి ప్రతి ఒక్కటి దాని స్వంత బలాలు మరియు బలహీనతలను కలిగి ఉంటాయి. పరిశోధకుడు తన పరిశోధనా ప్రశ్నలు, లక్ష్యాలు మరియు అందుబాటులో ఉన్న వనరులను బట్టి ఏ పద్ధతి లేదా పద్ధతుల కలయికను ఉపయోగించాలో నిర్ణయించుకుంటాడు. కొన్నిసార్లు, ఒక పరిశోధనలో ఈ మూడు పద్ధతులను కూడా ఉపయోగించవచ్చు, దీనిని త్రిభుజాకార పద్ధతి అంటారు, ఇది డేటా యొక్క విశ్వసనీయత మరియు ప్రామాణికతను పెంచడానికి సహాయపడుతుంది.

# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

### అన్నదాతల్లో అకాల వర్షాల భయం



**సిద్దిపేట, ఏప్రిల్ 25:** జిల్లావ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పలుచోట్ల కేంద్రాలను ప్రారంభించారు. కాగా ఇప్పుడిప్పుడే కోతలు మొదలై ధాన్యం నిల్వలు కల్లాలకు చేరుకుంటున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిరానున్న నేపథ్యంలో సంబంధిత యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు సైతం చేపడుతోంది. ధాన్యాన్ని పకడ్బందీగా కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలించాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు గోనెసంచులు పూర్తిస్థాయిలో చేరుకోలేదు. దీంతో పాటు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాగానే ఈ కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లాలో భద్రపర్చేందు కోసం తగిన సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం ఇబ్బందులకు కారణం కానుందంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం వేర్ హౌజింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని గోదాములు మొన్నటి ఖరీఫ్ పంటలతో నిండిపోయి ఉన్నాయి. అయితే ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వచేయడం కష్టతరం కాబోతుందంటున్నారు. ప్రస్తుతం గోదాముల కొరత, గోనెసంచుల కొరత వరిధాన్యం కొనుగోలు పక్రియను ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందంటున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లను చేపట్టారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయశాఖతో పాటు మార్కెటింగ్‌శాఖ, రెవెన్యూ, పోలీసుశాఖలు సమిష్టిగా ధాన్యం కొనుగోళ్ల వ్యవహారాన్ని పరిశీలించ నున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది. కాగా ధాన్యం కొనుగోలు వ్యవహారంతో గోనెసంచులు, గోదాముల కొరత కొనుగోలు పక్రియపై ప్రభావం చూపే ప్రభావం ఉండదంటున్నారు. ఈ క్రమంలో అకాల వర్షాలు కురుస్తుండడం రైతాంగాన్ని బెంబెలేత్తిస్తోంది. ఒక రోజు ఎండ తీవ్రత పెరగడం, మరో రోజు వర్షం కురియడం, వాతావరణం చల్లబడడం లాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ధాన్యాన్ని ఆరబెట్టే విషయంలో ఆందోళనకు లోనవుతు న్నారు. ప్రకృతి వైఫరీత్యాల కారణంగా ఏ నిమిషం ఏం జరుగుతుందోనంటూ భయపడుతున్నారు.. త్వరగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అవసరమైన కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశామని మంత్రి పొన్నం తెలిపారు.. రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చివరి గింజ కొనే వరకు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

**ఆనాడు కేసీఆర్ ఇక్కడి నుంచే కదిలారు**

**యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు**



**సిద్దిపేట, ఏప్రిల్ 25:** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

# దేశ ఐక్యతను దెబ్బతీసే చర్యలు సహించం



- కఠిన చర్యలకు కేంద్రం ఉపక్రమించాలి
- ఎలాంటి చర్యకైనా కాంగ్రెస్ మద్దతు ఉంటుంది
- మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్

**హైదరాబాద్, ఏప్రిల్ 25:** దేశ ఐక్యతను దెబ్బతీసే ఎటువంటి కుట్రలనైనా గట్టిగా తిప్పికొట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ విదేశాంగ శాఖ మంత్రి సల్మాన్ ఖుర్షిద్ అన్నారు. ఇందుకోసం ఎలాంటి నిర్ణయమైనా కాంగ్రెస్ మద్దతు ఉంటుందని అన్నారు. ఉగ్రదాడులను తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు కొన్ని నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని సల్మాన్ ఖుర్షిద్ సూచించారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ జస్టిస్, సమానత్వం, ప్రగతిశీల సహకారంపై 100కి పైగా దేశాల ప్రాతినిధ్యంతో ప్రొగ్రెసివ్ అలెయెన్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే భారత్ సమ్మిట్ 2025 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై స్పందించారు. ఈ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలపై మాట్లాడుతూ ఇది తప్పుల గురించి మాట్లాడాల్సిన సమయం కాదు. జాతీయ ఐక్యతను ప్రదర్శించే సమయం. ఇది మన దేశంపై జరిగిన దాడి. మన సోదరభావం, సామరస్యత, సంస్కృతికి సవాల్. దేశ ప్రజలందరితో పాటు రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని నిశ్చయించుకున్నాయి. దేశ ప్రయోజనాల కోసం కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తాము ఇప్పటికే చెప్పామన్నారు. ఈ సమయంలో కేంద్రం నుంచి నిర్దిష్టమైన, దృఢమైన చర్యలు ఉంటాయని ఆశిస్తున్నామని అన్నారు. పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంపై స్పందించిన ఖుర్షిద్.. పాక్‌ని దెబ్బకొట్టేలా ఇది కేవలం ఒక అడుగు మాత్రమే అని అన్నారు. కానీ, మనకు జరిగిన నష్టానికి ఇది ఓ నిర్ణయాత్మకమైన ప్రతిస్పందన అవుతుందని ఎవరూ విశ్వసించడంలేదని పేర్కొన్నారు. తర్వాత ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉందని తెలిపారు. బిహార్‌లోని మధుబనిలో నిన్న జరిగిన సభలో మోదీ అకస్మాత్తుగా ఇంగ్లిష్‌లో ప్రసంగించడం అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ వ్యూహంలో భాగమా? అని వస్తోన్న ప్రశ్నలకు స్పందిస్తూ.. ఇది ఎన్నికల ర్యాలీలు లేదా ఎన్నికల సమయం అని మేం అనుకోవడంలేదు. దేశ ఐక్యతపై దాడి జరిగింది. జాతీయ ఐక్యతను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. రాహుల్ గాంధీ ఈరోజు ఇక్కడికి రావడానికి బదులుగా కశ్మీర్ వెళ్లడానికి కారణం కూడా ఇదే. గాయాలను నయం చేసేలా యావత్ దేశానికి సందేశం పంపడం కోసమే ఆయన అక్కడికి వెళ్లారని ఖుర్షిద్ చెప్పారు.



# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

**ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం**

**శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్**

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత



**బెంగళూరు, ఏప్రిల్ 25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

## శుభం ద్వివేది కుటుంబానికి

# యోగి పరామర్శ

**కుటుంబ సభ్యుల రోదనలతో కన్నీరు చిందించిన యోగి**



**కాన్పూర్, ఏప్రిల్ 25:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా విహార యాత్రకు వచ్చిన వారికి విషాదమే మిగిలింది. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది ఒకరు. భార్యతో కలిసి శుభం వివాహరయాత్రకు పహల్గామ్‌కు వచ్చి ఉగ్రతూటాలకు బలయ్యారు. శుభంకు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. విహహం జరిగి, ఎంతో మంచి భవిష్యత్ ఉన్న శుభం.. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం ప్రతిఒక్కరినీ కలిచి వేసింది. అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తీవ్ర భావోద్వేనికి గురయ్యారు. కన్నీరు పెట్టు-న్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఉగ్రమూకల దాడిలో అమరుడైన శుభం ద్వివేది కుటుంబాన్ని పరామర్శించేందుకు యూపీ సీఎం యోగి వెళ్లారు. సీఎంను చూడగానే శుభం భార్య ఐష్ణయ కన్నీరుమున్నీరుగా విలపించారు. శుభం తండ్రిని ముఖ్యమంత్రి ఓదార్చారు. తప్పుకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శుభం తల్లిదండ్రులకు ఆయన ఒక్కడే సంతానమని, రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే శుభం కుటుంబ సభ్యులకు సీఎం యోగి సానుభూతిని తెలియజేశారు.కాగా.. శుభం ఇంటికి సీఎం యోగా వెళ్లగానే అక్కడ ఒక ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సీఎంను చూడగానే శుభం కుటుంబసభ్యులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శుభం భార్య చెప్పిన మాటలతో ముఖ్యమంత్రి యోగి కూడా చలించిపోయారు. 'ఉగ్రమూకల దాడిలో నా భర్త మరణించాడు.. సార్ మేము ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాం' అంటూ కన్నీరు పెట్టుకుంటూ ఐష్ణయ చెప్పిన మాటలతో యూపీ సీఎం కూడా తనను తాను నియంత్రించుకోలేకపోయారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూపీ సీఎం యోగి.. శుభం ఇంటి నుంచి కన్నీరు పెట్టుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇక.. శుభం ద్వివేది అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ అధికారికి లాంఛనాలతో నిర్వహించారు. దేవోరి ఘాట్‌లో వేలాది మంది ప్రజలు శుభంకు కన్నీటితో వీడ్కోలు పలికారు.

# ఉగ్రదాడిపై అసోం ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

**దేశద్రోహం కింద అరెస్ట్ చేసిన పోలీసులు**




**గౌహతి, ఏప్రిల్ 25:** అసోం ముస్లిం ఎమ్మెల్యే ఒకరు కాశ్మీర్ ఉగ్రదాడిపై పిచ్చికూతలు కూశాడు. దానికి అతడిని వెంటనే అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నాడు. ఉగ్రవాదులకు మద్దుతగా చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులపై కాల్పులు జరపగా.. మొత్తంగా 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడిని భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. కానీ.. ఈ దాడిపై అస్సాంలో విపక్ష పార్టీ ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్ పాకిస్థాన్‌కు మద్దతు పలికాడు. ప్రస్తుత పెహల్గామ్ ఉగ్రదాడి, అంతకుముందు 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి ఘటనలను ప్రభుత్వ కుట్రలో భాగమేనని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశాడు. దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై దేశదోహ్రం కేసు నమోదు చేసినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ వెల్లడించారు. బీఎన్ఎస్ సెక్షన్లు కింద కేసు నమోదైంది. మరోవైపు.. అమినుల్ వ్యాఖ్యలపై ఏఐయూడీఎఫ్ పార్టీ స్పందించింది. ఇతను చేసిన వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని.. ఈ వ్యాఖ్య తన వ్యక్తిగతమని చెప్పుకొచ్చింది. పాకిస్థాన్‌కు వత్తాసు పలుకుతూ మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అస్సాం హిమంత బిశ్వ శర్మ హెచ్చరించారు.

# చెపాక్‌లో చెన్నైకి షాకిచ్చిన సన్‌రైజర్స్

## ఇషాన్, మెండిస్ మెరుపులు..




ఐపీఎల్ రికార్డు బ్రేకర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక పోరులో గర్జించింది. 18వ సీజన్ ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవంగా ఉంచుకుంటూ అద్భుత విజయం సాధించింది. చెపాక్ స్టేడియంలో టాపార్డర్ విఫలమైనా ఇషాన్ కిషన్(44) చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లను ఉతికేశాడు. అనికేత్ వర్మ(19) రాణించినా.. నూర్ అహ్మద్() తిప్పేయగా సగం వికెట్లు పడ్డాయి. అయినా సరే ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వని కమిందు మెండిస్(30 నాటౌట్), నితీశ్ కుమార్ రెడ్డి(19 నాటౌట్)లు ధనాధన్ ఆడి హైదరాబాద్‌ను విజయతీరాలకు చేర్చారు. ఆడిన 9 మ్యాచుల్లో ఏడింటా ఓడిన సీఎస్కే అనధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించినట్టే.

ఐపీఎల్ 18వ సీజన్‌లో వరుస ఓటములతో 9వ స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ చావోరేవో పోరులో చెలరేగింది. పేసర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చెపాక్ స్టేడియంలో సూపర్ కింగ్స్‌ను భారీ స్కోర్ చేయకుండా కట్టడి చేసింది. ఆపై స్వల్ప ఛేదనను 19 ఓవర్లో 5 వికెట్ల నష్టానికి ఛేదించింది. సన్‌రైజర్స్‌కు సీఎస్కే పేసర్ ఖలీల్ అహ్మద్ పెద్ద షాకిచ్చాడు. రెండో బంతికే ఓపెనర్ అభిషేక్ శర్మ(0)ను ఔట్ చేశాడు. అభి ఆడిన బంతిని అన్షుల్ కంబోజ్ సులువుగా అందుకున్నాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ జతగా హెడ్ ధాటిగా ఆడాడు. ఇద్దరూ బౌండరీలతో చెలరేగారు. అయితే.. పవర్ ప్లే ముగుస్తుందనగా హెడ్‌ను బౌల్డ్ చేసి బ్రేకిచ్చాడు.ఆ తర్వాత వచ్చిన హెన్రిచ్ క్లాసెన్(7) క్రీజులో కుదురుకునేలోపే జడేజా బౌలింగ్‌లో హుడా చేతికి దొరికాడు. అంతే.. 3 వికెట్లు పడ్డాయి. అనికేత్ వర్మ(19).. సామ్ కరణ్ వేసిన 10 ఓవర్లో ఇషాన్ ఫోర్, అనికేత్ సిక్సర్ బాదడంతో స్కోర్ 60 దాటింది. నాలుగో వికెట్‌కు 36 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని నూర్ అహ్మద్ విడదీశాడు. ఇషాన్ ఆడిన బంతిని సామ్ కరన్ అద్భుతంగా క్యాచ్ అందుకున్నాడు. ఆ కాసేపటికే అనికేత్‌ను నూర్ ఔట్ చేయగా 13.5 ఓవర్లకు సన్‌రైజర్స్ సగం వికెట్లు కోల్పోయింది. అప్పటికీ విజయానికి 37 బంతుల్లో 49 రన్స్ అవసరం.

**కమిందు, నితీశ్ జోరు..**

ఐదు వికెట్లు పడినా కమిందు మెండిస్(30 నాటౌట్) ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వలేదు. నూర్ అహ్మద్ వేసిన 16వ ఓవర్లో స్వీప్ షాట్లతో రెండు ఫోర్లు రాబట్టాడు. రెండు నో బాల్స్ కూడా తోడవ్వగా 13 రన్స్ వచ్చాయి. నితీశ్ కుమార్ రెడ్డి(19 నాటౌట్) పథిరన బౌలింగ్‌లో రెండు ఫోర్ బాది జట్టు స్కోర్ 140 దాటించాడు. దాంతో, హైదరాబాద్ విజయానికి చేరవైంది. జడేజా వేసిన 18వ ఓవర్లో మెండిస్ మూడు డబుల్స్ తీసి జట్టుకు 5 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు.

**బ్రెవిస్ ఒక్కడే..**

ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక పోరులో పంజా విసిరింది. టాస్ గెలిచి చెన్నై సూపర్ కింగ్స్‌ను బ్యాటింగ్ ఆహ్వానించిన కమిన్స్ సేన పవర్ ప్లేలోనే ఆతిథ్య జట్టుకు షాకిచ్చింది. 47 వద్ద మూడో వికెట్ పడిన సీఎస్కేను తొలి మ్యాచ్ ఆడుతున్న డెవాల్డ్ బ్రెవిస్(42), రవీంద్ర జడేజా(21), శివం దూబే(12)లు ఆదుకున్నారు.

ధాటిగా ఆడుతున్న జడ్డూను కమింద్ మెండిస్ బౌల్డ్ చేయడంతో సీఎస్కే కోలుకోలేకపోయింది. హర్షల్ పటేల్(4-28) సీఎస్కే మిడిలార్డర్‌ను క్రీజులో నిలువనీయలేదు. బ్రెవిస్ మెరుపులకు ముగింపు పలికిన అతడు.. ధోనీ(6), నూర్ అహ్మద్(2)లను ఔట్ చేసి చెన్నైని ఆలౌట్ అంచున నిలిపాడు. డెత్ ఓవర్లలో దీపక్ హుడా(22) ధనాధన్ ఆడి జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. అతడు 20వ ఓవర్ ఐదో బంతికి ఔటవ్వడంతో సీఎస్కే 154 రన్స్‌కు ఆలౌటయ్యింది.




## విరాట్ అలా చేయకుండా ఉండాల్సింది

### మాజీ క్రికెటర్ సురేశ్ రైనా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ పలికినా, ప్రస్తుత ఐపీఎల్‌లో సూపర్ ఫామ్‌తో రెచ్చిపోతున్నాడు. రీసెంట్‌గా చిన్నస్వామి వేదికగా రాజస్థాన్‌తో మ్యాచ్‌లోనూ అదిరే బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. 42 బంతుల్లోనే 70 పరుగులతో రాణించి సత్తా చాటాడు. ఈ క్రమంలో విరాట్‌పై మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. విరాట్ తొందరపడి టీ20లకు గుడ్ బై చెప్పాడని అన్నాడు. 2026 టీ20 వరల్డ్‌కప్ వరకు అతడు ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. ‘టీ20 క్రికెట్‌కు విరాట్ తొందరగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడు మంచి రిథమ్‌లో ఉన్నాడు. ఈ ఫామ్ చూస్తుంటే 2026 టీ20 వరల్డ్‌కప్ వరకు కొనసాగాల్సిందని అనిపిస్తుంది. రీసెంట్‌గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ బాగా ఆడాడు. ఫిట్‌నెస్ మెయింటెనెన్స్ కూడా పీక్స్‌లో ఉంది’ అని స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన రైనా విరాట్‌పై ప్రశంసలు కురిపించాడు. కాగా, 2024 టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత విరాట్ పొట్టి ఫార్మాట్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు.కాగా, రాజస్థాన్‌తో మ్యాచ్‌లో విరాట్ అరుదైన రికార్డు సాధించాడు. చిన్నస్వామి మైదానంలో 3500 టీ20 పరుగులు పూర్తి చేసుకున్న ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. విరాట్ 105 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయి అందుకున్నాడు. ప్రపంచ క్రికెట్‌లో టీ20 ఫార్మాట్‌లో ఒకే వేదికపై 3500 పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా విరాట్ ఘనత సాధించాడు. ఇప్పటివరకు బంగ్లాదేశ్ సీనియర్ ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ మిర్పూర్ మైదానంలో 3,373 పరుగులు చేశాడు. అతడు ఈ వేదికపై 136 ఇన్నింగ్స్ ఆడాడు. ప్రస్తుత ఐపీఎల్‌లో విరాట్ పరుగుల వరద పారిస్తున్నాడు. 9 మ్యాచ్‌ల్లో 65 సగటుతో 392 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉండడం విశేషం. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌పై సూపర్ ఇన్నింగ్స్‌తో ఆరెంజ్ క్యాప్ రేస్‌లో రెండో స్థానంలోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ 417 పరుగులతో టాప్?లో కొనసాగుతున్నాడు.

## ఆండ్రీ రస్సెల్‌ను సరిగ్గా ఉపయోగించుకోవడం లేదు

### కేకేఆర్ పేలవమైన ప్రదర్శనపై అనిల్ కుంబ్లే





ఐపీఎల్ 2024 టైటిల్‌ను శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ సారి కొత్త కెప్టెన్ అజింక్య రహానే నాయకత్వంలో కేకేఆర్ అద్భుతంగా రాణిస్తుందని ఊహించారు. కానీ ఇది ఇంకా జరగలేదు. కోల్‌కతా నైట్ రైడర్స్ ప్రదర్శన పేలవంగా ఉంది. ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్?ల్లో కేకేఆర్ 3 మ్యాచ్‌ల్లో గెలిచి 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. కేకేఆర్ పేలవమైన ప్రదర్శనపై భారత మాజీ ఆటగాడు అనిల్ కుంబ్లే ప్రశ్నలు లేవనెత్తారు. ఆండ్రీ రస్సెల్‌ను సరిగ్గా ఉపయోగించుకోవడం లేదని కుంబ్లే భావిస్తున్నాడు. జియో హాట్‌స్టార్‌లో అనిల్ కుంబ్లే మాట్లాడుతూ.. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఆండ్రీ రస్సెల్‌ను సరిగ్గా ఉపయోగించుకోవడం తాను భావిస్తున్నానని అన్నాడు. రస్సెల్?ను ముందే బ్యాటింగ్‌కు పంపాలని.. అతనికి మరిన్ని అవకాశాలు రావాలని సూచించాడు. పంజాబ్‌తో కేకేఆర్ ఓడిపోయిన మ్యాచ్ లో కూడా అదే జరిగిందని చెప్పుకొచ్చాడు. ఆ సమయంలో డగౌట్‌లో నిర్ణయం ఇలా ఉండాలని అనిల్ కుంబ్లే చెప్పాడు. రస్సెల్ నువ్వు వెళ్లి త్వరగా ముగించడానికి ప్రయత్నించు.. మొదటి బంతికే నువ్వు ఔటైనా పర్వాలేదు.. మన దగ్గర ఇంకా కొంతమంది బ్యాటర్లు మిగిలి ఉన్నారని ప్రోత్సహించి ఉంటే బాగుండేదని అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. కానీ అది జరగలేదని కుంబ్లే మండిపడ్డాడు.ఆండ్రీ రస్సెల్ బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు అతను బౌలర్లతో కలిసి ఆడవలసి వచ్చిందన్నాడు. చివరి మ్యాచ్‌లో కూడా రస్సెల్ వచ్చే సమయానికి మ్యాచ్ దాదాపుగా ముగిసిందన్నాడు. ఓవర్‌కు 17 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు అవసరం ఉన్న సమయంలో వచ్చాడని చెప్పాడు. ఇది ప్రతిసారీ కాదు.. 10 లేదా 20 మ్యాచ్‌లకు ఒకసారి జరగవచ్చని తెలిపాడు. కాబట్టి కేకేఆర్ దీని గురించి ఆలోచించి ఒక పరిష్కారం కనుగొనవలసి ఉంటుందని తాను భావిస్తున్నట్లు అనిల్ కుంబ్లే స్పష్టం చేశాడు. గత సీజన్‌లో 19 వికెట్లతో పాటు 222 పరుగులు చేసిన రస్సెల్‌ను కేకేఆర్ రూ. 12 కోట్లకు రిటైన్ చేసుకుంది. ఒకప్పుడు ఒంటి చేత్తో మ్యాచ్‌లను గెలిపించిన రస్సెల్.. ఇప్పుడు భారీ షాట్లు ఆడేందుకే తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే రస్సెల్ పని అయిపోయిందని, అతన్ని తుది జట్టులో నుంచి తప్పించడం ఉత్తమమని అభిమానులు.. కేకేఆర్‌కు సూచిస్తున్నారు. ఈ సీజన్‌తోనే రస్సెల్ కెరీర్ ముగిసినట్లేనని, వచ్చే సీజన్‌లో అన్‌సోల్డ్‌గా నిలుస్తాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. రస్సెల్ కారణంగా కేకేఆర్‌కు రూ. 12 కోట్ల బొక్క అని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్.. మూడు విజయాలు మాత్రమే నమోదు చేసి పాయింట్స్ టేబుల్‌లో ఏడో స్థానంలో కొనసాగుతోంది. ఈ సీజన్‌లో కేకేఆర్ ఇంకా 6 లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈ 6 మ్యాచ్‌ల్లో ఐదు గెలవాలి. అప్పుడే 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒక్క మ్యాచ్ ఓడినా.. ఇతర జట్ల ఫలితాలు, నెట్‌రన్‌రేట్‌పై ఆధారపడాల్సి ఉంటుంది. మూడు ఓడితే మాత్రం అధికారికంగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది.

## 18వ సీజన్‌లో ఎన్నో రికార్డులు బ్రేక్

ఐపీఎల్ 2025లో సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. దీంతో ప్లే ఆఫ్స్ రేసు తారాస్థాయికి చేరుకుంది. ఈ లీగ్‌లో కొన్నిసార్లు అత్యల్ప స్కోర్లు నమోదవుతుండగా, మరికొన్ని సార్లు ఫోర్లు, సిక్సర్లతో భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. దీంతో రికార్డ్ బ్రేకింగ్ ఛేధనలు కూడా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో 18వ సీజన్‌లో ఎన్నో రికార్డులు బ్రేక్ అవుతున్నాయి. ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు కూడా నమోదవుతున్నాయి. ఒక ఓవర్‌లో 36 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు సాధించవచ్చని అందరికీ తెలిసిందే. కానీ, ఒకే ఓవర్‌లో 36 పరుగులకు రెట్టింపు కంటే ఎక్కువ వచ్చాయని మీకు తెలుసా? అవును, ఓ ఓవర్‌లో 77 పరుగులు వచ్చాయి. ఇందులో 8 ఫోర్లు, 6 సిక్సర్లు వచ్చాయి. ఇది ఓ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో నమోదవ్వడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో కేవలం 2 ఓవర్లలోనే 94 పరుగులు నమోదయ్యాయి. ఇది క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది. ఈ మ్యాచ్ గురించి తెలియాలంటే, 1990 సంవత్సరంలోకి వెళ్లాల్సిందే. క్రైస్ట్‌చర్చ్‌లోని కాంటర్‌బరీ వర్సెస్ వెల్లింగ్టన్ మధ్య ఫస్ట్ క్లాస్ మ్యాచ్ జరిగింది. ఈ షెల్ ట్రోఫీ మ్యాచ్‌లో ఒక అద్భుతం జరిగింది. చివరి రోజున, కాంటర్బరీ గెలవడానికి 2 ఓవర్లలో 95 పరుగులు అవసరం. అంతా ఈ మ్యాచ్ గురించి ఆశ వదులుకున్నారు. కానీ, ఒక్క ఓవర్ మ్యాచ్ ఫలితాన్ని మార్చేసింది. వెల్లింగ్టన్ బౌలర్ బెర్ట్ వాన్స్ ఒక ఓవర్లో 22 బంతులు వేశాడు. ఇందులో 17 నో బాల్స్ ఉన్నాయి. ఈ ఓవర్‌ను లెక్కించడంలో అంపైర్ కూడా అలసి పోయాడు. ఈ ఓవర్‌లో మొత్తం 77 పరుగులు వచ్చాయి. ఇందు లో 8 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. కాంటర్బరీ బ్యాట్స్‌మన్ లీ జర్మన్ 22 బంతుల్లో 70 పరుగులు చేశాడు. చివరి ఓవర్లో జట్టు గెలవడానికి కేవలం 18 పరుగులు మాత్రమే అవసరం. కానీ ఈ ఇద్దరు బ్యాటర్స్ కలిసి 17 పరుగులు చేయగలిగారు. ఈ విధంగా 2 ఓవర్లలో 94 పరుగులు వచ్చాయన్నమాట. ఈ రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరకుండా నిలిచిపోయింది.

## ఆ నలుగురంటే నాకు చాలా భయం

### మా జట్టులో అనికేత్ వర్మ అద్భుతం.. ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్




చ్చామా.. బాదామా.. వెళ్లామా.. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వ్యూహం ఇదే. అదే ఆ జట్టును గతేడాది ఐపీఎల్ ఫైనల్‌కు చేర్చింది. కానీ ఈ సారి అంచనాలు తారుమరయ్యాయి. ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అంచనాలను అందుకోలేకపోతోంది. 200 స్కోరు కూడా కొట్టలేక కష్టపడుతోంది. పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ అవకాశాలను కూడా సంక్లిష్టం చేసుకుంది. ఇంకా చెప్పాలంటే అత్యుత్తమం నుంచి అథఃపాతాళానికి పడిపోతోంది. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ జట్టు అగ్రెస్సివ్ క్రికెట్ గురించి మాట్లాడాడు. ఆటగాళ్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు.”మా జట్టులో అనికేత్ వర్మ అద్భుతం. ట్రైనింగ్, వార్మప్ మ్యాచుల్లో మమ్మల్ని బాగా ఇంప్రెస్ చేశాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సిక్సులను వేగంగా బాదగలడు. స్పిన్నర్లపై అయితే విరుచుకుపడతాడు. అతడు ఆడే షాట్లు అద్భుతంగా ఉంటాయి.” జట్టులోని యంగ్ స్టర్స్‌తో కలిసి ఆడుతోన్న అనుభవం గురించి మాట్లాడుతూ.. “ముందుగా వాళ్లను నేను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. వాళ్లు ఏఏ పరిస్థితుల్లో ఎలాంటి ప్రదర్శన చేయగలరో గమనిస్తాను. అనికేత్ వర్మ, ఇషాన్ కిషన్ అటాకింగ్ స్టైల్ ఆడతారు. మ్యాచును కంట్రోల్ చేస్తారు.””మా జట్టులోని చాలా వరకు ఆటగాళ్లు అటాకింగ్ క్రికెట్ ఆడతారు. తొలి మ్యాచులో 280 స్కోరు చేశారు. అది అనుకోకుండా వచ్చింది కాదు. క్యాల్కులేటెడ్‌గా ఆడింది. మా జట్టులో అటాకింగ్ బ్యాటింగ్ ఆర్డర్ ఉండడంతో, షాట్లు బాగా ఆడతాం. మా ప్లేయర్లు 200 స్ట్రైక్ రేటుతో ఆడాలి. వాళ్లను మేం ఎప్పుడు ప్రోత్సాహిస్తాం. అయితే ప్రస్తుతం మా బ్యాటింగ్ లైనప్ లో ఉన్న ఒకరు లేదా ఇద్దరు అద్భుతంగా రాణిస్తే చాలు.. మేం విజయం సాధిస్తాం. అలాంటి బ్యాటింగ్ లైనప్ ను ఎదుర్కొనేందుకు నేను కూడా భయపడతాను. ఎందుకంటే మా వాళ్లలో ఒక్క బ్యాటర్ ఫామ్ లో వచ్చాడంతో 30 బంతుల్లోనే 100 స్కోరు చేయగలిగే సామర్థ్యం ఉంది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్, క్లాసెన్ వీళ్లంతా.. టీ20లో బ్యాటింగ్‌ను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లారు.””అందరూ గతేడాది మా బ్యాటింగ్ లైనప్ గురించి మాట్లాడారు. కానీ మా బౌలింగ్ యూనిట్ లోనూ ఎంతో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. ఓ కెప్టెన్ గా వాళ్లు జట్టుకు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. నటరాజన్, భువనేశ్వర్ కుమార్, జయదేవ్ ఉనద్కత్ వంటి ఆటగాళ్లు ఉన్నారు.” అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.





## రుహానీ శర్మ.. క్యూట్ లుక్కులోనే హీటెక్కించేసిందిగా..

టాలీవుడ్‌లో గ్లామరస్ బ్యూటీగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న నటీమణులలో రుహానీ శర్మ ఒకరు. తొలి చిత్రం 'చి.ల.సౌ'లో తన అణకువ నటనతో మంచి మార్కులు కొట్టేసింది. ఆ తరువాత కూడా ఆమె చేసిన సినిమాలు పెద్దగా హిట్లు కాకపోయినా ఆమెకు ఓ స్పెషల్ ఫాలోయింగ్ ఏర్పడింది. స్క్రీన్‌పై నెచ్చెలి క్యారెక్టర్లతో మెప్పించిన ఈ భామ, సోషల్ మీడియాలో మాత్రం మోడ్రన్ ట్రెండ్‌ను చూపిస్తూ నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. ఇటీవల రుహానీ పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. వైట్ టీషర్ట్, బ్లాక్ షార్ట్‌లలో ఉన్న ఆమె లుక్స్ అదిరిపోయాయి. స్టైలింగ్‌లో రుహానీ చేసిన ఈ ఫోటో షూట్‌కు నెటిజన్ల నుంచి అదిరే స్పందన వస్తోంది. కెమెరా ముందే కాదు.. కెమెరా వెనుక కూడా తన స్టైయిలిష్ పర్సనాలిటీతో ఆకట్టుకుంటోంది ఈ నటి. ఆమె హైట్, హార్స్‌ఫుల్ లుక్స్‌కు మిక్స్ అయిన ఈ డ్రెస్ సెలక్షన్ ఆమెకు మరింత ఆకర్షణను తెచ్చిపెట్టింది. కుర్చీలో కూర్చున్న ఫోజ్ నుంచి.. నిలబడ్డ శాట్స్ దాకా, ప్రతీ ఒక్కటి రుహానీ గ్లామర్‌ను ఎలివేట్ చేశాయంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ పిక్స్ వైరల్‌గా మారడంతో ఆమె ఇన్‌స్టాలో ఫాలోవర్లు మరింత పెరుగుతున్నారు. ఫొటో షేర్ చేసిన తక్కువ సమయంలోనే 38 వేలకు పైగా లైక్స్ రావడం చూస్తుంటే.. రుహానీకి ఉన్న ఫాలోయింగ్ అర్థమవుతుంది. ప్రస్తుతం ఆమె తమిళం, మలయాళం భాషల్లోనూ అవకాశాలు అందుకుంటోంది. తెలుగులో కొన్ని కొత్త కథలు కూడా ఆమెను టచ్ చేస్తున్నాయట. ఇక ఈ పిక్స్ చూస్తుంటే త్వరలోనే ఓ బిగ్ బ్రేక్ కొట్టే ఛాన్స్ ఉందని అభిమానులు భావిస్తున్నారు. సమయానుకూలంగా ట్రెండీ ఫోటోషూట్లతో బిజీగా ఉండే రుహానీ, తన ఫిట్‌నెస్‌ను కూడా చాలా కేర్‌ఫుల్‌గా మెయింటేన్ చేస్తోంది.

## సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్‌గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.

## అనసూయ.. చీరలో కూడా స్టన్నింగ్..

టీవీ యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన అనసూయ, తన ఎనర్జిటిక్ హెూస్టింగ్ స్టైల్‌తో ఫ్యాన్ ఫాలోయింగ్‌ను ఏర్పరుచుకుంది. కానీ అక్కడితో ఆగలేదు. సిల్వర్ స్క్రీన్‌పై అడుగుపెట్టి విలక్షణ పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, ఒక నటి గా తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. "రంగస్థలం" సినిమాలో రంగమ్మత్త పాత్ర ఆమెకు గుర్తింపు తీసుకువచ్చింది. అప్పటి నుంచి గ్లామర్, పవర్‌ఫుల్ రోల్స్‌తో పాటు సోషల్ మీడియాలోనూ క్రేజ్ పెంచుకుంటూ వస్తోంది. ఇప్పుడు అనసూయ తన కొత్త లుక్‌తో మళ్లీ ఫ్యాన్స్ మనసులు దోచేస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. బంగారు వర్ణం కలిగిన చీరలో అనసూయ సంప్రదాయ సౌందర్యాన్ని మలుపుతిప్పినట్టుగా కనిపిస్తోంది. ఈ చీరలోని పింక్, గ్రీన్ పువ్వుల డిజైన్లు అందరినీ ఆకర్షించగా, బోల్డ్ లుక్‌కు బదులుగా కాస్త నెమ్మదిగా నవ్వుతూ ఆమె ఇచ్చిన స్టిల్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ లుక్‌కు మేకోవర్‌గా చేసిన జ్యువెల్లరీ, మెరిసే చీర, ఎర్రకళ్ల బ్లౌజ్ కూడా అదనపు ఆకర్షణగా నిలిచాయి. అనసూయ ధరించిన చెవిపోగులు, చేతికడులు ఆమె సంప్రదాయ అందాన్ని మరింతగా హైలైట్ చేశాయి. ముఖ్యంగా ఆమె జడలో పెట్టిన పుష్పాల అలంకరణ ప్రత్యేకంగా చూపుతుంది. మేకప్ సాఫ్ట్‌గా ఉండగా, హైలైట్ అయిన అనసూయ నవ్వే ప్రధాన అస్త్రం అని చెప్పవచ్చు. ఈ ఫోటోలకు 3 గంటల్లోనే వేల సంఖ్యలో లైక్స్ రావడం చూస్తే, అనసూయకి ఉన్న క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఇలా ఫ్యాషన్‌లో ముందుండే అనసూయ ఈసారి సంప్రదాయానికి టచ్ ఇచ్చి అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఆమె చూపించిన ఈ లుక్ ఒక పండగ స్పెషల్‌లా అనిపిస్తోంది.



## సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు. వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళు మాత్రం ఎక్కడా తగ్గవు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు-, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్ధంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు. ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు- మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నింటినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి. ఎక్కడా అసభ్యకరమైన సన్నివేశాలు ఉండవు.







Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463